# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 07.06.2025 | 24 క్యారెట్లు 97,215.00 | కిలో వెండి 1,07,447.00 | 35 °C | సంపుటి:3 | సంచిక:218

www.vishalabharati.com



## ఛత్తీస్‌ఘడ్ లో

# మళ్ళీ ఎన్‌కౌంటర్

- బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పులు
- తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదేలు అలియాస్ భాస్కర్ మృతి
- ఘటనా స్థలం నుంచి భద్రతా బలగాలు
- ఏకే-47, ఇతర ఆయుధాలు స్వాధీనం
- ఆదేలుపై రూ.25 లక్షల రివార్డు
- ఆదేలు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర.
- ఇంకా కొనసాగుతున్నా ఎదురుకాల్పులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్లో జరిగిన ఎదురుకాల్పుల్లో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదేలు అలియాస్ భాస్కర్ మృతి చెందాడు. ఆదేలు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర. ఆయనపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఈ ఆపరేషన్‌లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా బలగాలు పాల్గొన్నాయి. ప్రస్తుతం నేషనల్ పార్కు ప్రాంతంలో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలం నుంచి భద్రతా బలగాలు ఏకే47, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఎన్కౌంటర్లో చనిపోయిన ఆదేలు 1995 నుంచి మావోయిస్టు దళంలో పనిచేస్తున్నాడు. ఈ ఎన్కౌంటర్ నుంచి మరికొందరు కీలక నేతలు తప్పించుకున్నట్లు

..మిగతా 2 లో

## తొక్కిసలాటపై బెంగళూరు

# హైకోర్టు కీలక ఆదేశాలు

- కేఎస్‌సీఏ కార్యవర్గంపై కఠిన చర్యలొద్దు
- విచారణకు సహకరించాలని కేఎస్‌సీఏ నిర్వాహకులకు నిర్దేశం
- కర్ణాటక ఇంటెలిజెన్స్ ఏడీజీపీ బదిలీ
- సీఎం సిద్దరామయ్య రాజకీయ కార్యదర్శి గోవిందరాజ్‌పై వేటు

2 లో






*గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతామని, మూసీ ఒడ్డున పేదలకు రూ.1000 కోట్లయినా ఖర్చు చేద్దామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే ఈ మూసీ నది ప్రక్షాళనను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన సీఎం, ఆ తర్వాత నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో యాదగిరిగుట్టను యాదాద్రిగా పేరు మార్చారని, గత ఎన్నికలో మళ్లీ తమ ప్రభుత్వం వస్తే తిరిగి యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చుతామన్నారు.*

# బీఆర్ఎస్ కాదు ...

# అది దెయ్యాల రాజ్య సమితి

- ఆ విషయం కవితనే చెప్పింది
- ఆలేరులో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- రూ.1500 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- విపక్షాలు మూసీ నది ప్రక్షాళనను అడ్డుకునేప్రయత్నం
- మూసీ ఒడ్డున పేదలకు రూ.1000 కోట్లు
- తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం
- సీఎం రేవంత్ రెడ్డి

విశాలభారతి,భారతి, స్టేట్ బ్యూరో:

భక్తుల కోరికలు తీర్చుకునే విధంగా మళ్లీ మారుస్తామని, భక్తులు నిద్రించే విధంగా యాదాద్రికి ఆటోలు వెళ్లేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 60 కిలోల బంగారంతో గోపురం నిర్మాణానికి నిర్ణయం తీసుకుని పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశామని హర్షం వ్యక్తం చేశారు. త్వరలో యాదగిరిగుట్ట ఆలయ కమిటీ

..మిగతా 2 లో



# కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

- మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ 25వేల కోట్ల అవినీతి అంటూ కేటీఆర్ ఆరోపణలు
- పిటిషన్ దాఖలు చేసిన ఆత్రం సుగుణ

2 లో

## బనకచర్లతో

# తెలంగాణకు అన్యాయం

- ఈ ప్రాజెక్టుతో నిర్మాణాన్ని అంగీకరించం
- ప్రాజెక్టుపై అభ్యంతరాలను కేంద్ర మంత్రులకు తెలియజేశాం
- లేఖలో ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా వివరించాం
- రాష్ట్ర నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం
- కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధానాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని

..మిగతా 2 లో

## ఉగ్రవాదానికి

# భారత్ తలవంచదు

- ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేదేలే
- జమ్ముకశ్మీర్‌లోని పేదలపై పాక్ కుట్రలు
- చినాబ్ రైల్వే వంతెనను ప్రారంభించిన ప్రధాని
- అనంతరం ఈ బ్రిడ్జిని జాతికి అంకితం
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే
- కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న కల నేటికి సాకారమైంది
- కట్రాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఈ బ్రిడ్జిని జాతికి అంకితం చేశారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్లో పర్యటించడం ఇదే తొలిసారి. ఉధంపూర్‌శ్రీనగర్‌బారాముల్లా రైల్వేలింక్ ప్రాజెక్టులో భాగంగా చినాబ్ వంతెన నిర్మాణం చేశారు. దీనిని ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో నిర్మించారు. వాస్తవానికి ఈ చీనాబ్ రైల్వే వంతెన 359 మీటర్ల ఎత్తు, 1,315 మీటర్ల పొడవుతో కలిగి ఉంది. దీని వల్ల జమ్మూశ్రీనగర్

..మిగతా 2 లో





# రాజ్యసభకు కమల్ నామినేషన్

- కమల్ తో పాటు మరో ముగ్గురు డీఎంకే నేతలు నామినేషన్
- తమిళనాడు సీఎం ఎంకే. స్టాలిన్ మంత్రి ఉదయ నిధి స్టాలిన్ సహా పలువురు నేతలు హాజరు
- జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి.
- గత ఎన్నికల్లో డీఎంకే కు ఎంఎన్ఎం పార్టీ మద్దతు

2 లో

# తుపాకీ ఎక్కుపెట్టినా నిజమే మాట్లాడతా

- కాళేశ్వరం సమాచారమంతా ఆ ఇద్దరి వద్దే
- ముగిసిన ఈటల రాజేందర్ 'కాళేశ్వరం కమిషన్' విచారణ
- కేబినెట్ నిర్ణయం మేరకే ఆనకట్టల నిర్మాణం
- సీడబ్ల్యూసీ, మహారాష్ట్ర అభ్యంతరాల దృష్ట్యా లొకేషన్ మార్చినట్లు వెల్లడి
- ఈటెలను 20 ని" పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
- కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్రేమీ లేదు
- ప్రాజెక్టు రీ డిజైనింగ్ కోసం కేబినెట్ సబ్ కమిటీ
- కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ గా హరీష్ రావు
- కాంగ్రెస్ అన్ని రిపోర్టులు బయటపెట్టాలి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కాళేశ్వరం ప్రాజెక్టు సమాచారమంతా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు వద్దే ఉందని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ వెల్లడించారు. శుక్రవారం విచారణకు హాజరైన ఈటలను సుమారు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించింది. నీటి లభ్యతను

..మిగతా 2 లో

# ఈటెల కేసీఆర్‌తో కుమ్మక్కైనారు

- విచారణ అనంతరం ఈటెల వ్యాఖ్యలు ఆశ్చర్యం
- కేసీఆర్ కుటుంబం అవినీతిని బయపెట్టలేదు
- కాళేశ్వరంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లుగా రాజేందర్ వైఖరి
- కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటెల వకాల్తా
- ఆయన ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లుంది
- కాళేశ్వరంలో ఈటెలకు కూడా వాటాలు
- టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

2 లో





# దేశంలో ఐదువేల కొవిడ్ కేసులు

- దేశంలో క్రమంగా పెరుగుతున్న కొవిడ్ కేసులు
- కేరళలోనే అత్యధికంగా, ఆ తర్వాత గుజరాత్, బంగాల్
- 24 గంటల్లో నలుగురు మృతి

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
07.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# బీఆర్ఎస్ కాదు ... అది దెయ్యాల రాజ్య సమితి

తరువాయి భాగం

ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే స్థానిక విద్యా సంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తామని, మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సబర్మతి, గంగా నదులు మాత్రం ప్రక్షాళన చేసుకోవచ్చన్నారు. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయవద్దానని ప్రశ్నించారు. నల్గొండ రైతులకు మేలు కలిగేలా మూసీ ప్రక్షాళన చేస్తామని మరోసారి స్పష్టం చేశారు ."పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురద జల్లే యత్నం చేస్తున్నారు. రూ.20 లక్షల కోట్లు జేబుల్లో ఉంటే రూ.2 వేల కోట్లతో ఎస్ఎల్బీసీ ఎందుకు పూర్తి చేయలేదు? పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, యాదగిరిగుట్ట వద్ద జరిగిన అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాడే, పాపాలు చేశారు కావునే మీ పరిస్థితి ఇలా మారింది. మా పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే అన్నారు. అది బీఆర్ఎస్ కాదు, డీఆర్ఎస్ దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను పొలిమేర్లు దాటే వరకు తరిమికొట్టాలని రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గంలో మొత్తం రూ.1500 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.575 కోట్లతో గంధమల్ల జలాశయానికి(1.41 టీఎంసీలు) శంకుస్థాపన చేయగా, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.183 కోట్లతో యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల, రూ.22.75 కోట్లతో దాతర్పల్లిలో వేర్హౌస్, రూ.13.50 కోట్లతో కొలనుపాక, కాల్వపల్లి హైలెవల్ వంతెనలకు శంకుస్థాపన చేశారు. అలాగే మోటకొండూరులో ఎంపీపీ, తహసీల్దార్, పీఎస్ భవన నిర్మాణానికి, ఎంఆర్ఆర్, సీఆర్ఆర్ నిధులు కింద బీటీ రోడ్లు నిర్మాణానికి, రూ.2.75 కోట్లతో ఆలేరు మార్కెట్ యార్డు గోదాం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

# ఛత్తీస్‌ఘడ్ లో మళ్ళీ ఎన్‌కౌంటర్

తరువాయి భాగం

సమాచారం. వీరి కోసం భద్రతా దళాలు గాలిస్తున్నాయి. ఈ ఏడాది ఆపరేషన్ కగార్ పేరుతో భద్రతా దళాలు నిర్వహిస్తున్న వరుస దాడులతో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పలువురు కీలక నేతలు ఎన్కౌంటర్లలో చనిపోయారు. గత నెల 21న బీజాపూర్‌సుక్మా జిల్లాల సరిహద్దు అబూజ్‌మడ్‌లో జరిగిన భారీ ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు సహా పలువురు మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే. గురువారం నేషనల్ పార్క్ ఏరియాలోనే జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత, కేంద్ర కమిటీ (సీసీ) సభ్యుడు తెంటు లక్ష్మీనర్సింహాచలం(65) ఎలియాస్ గౌతమ్ ఎలియాస్ సుధాకర్ ప్రాణాలు కోల్పోయారు.

# రాజ్యసభకు కమల్ నామినేషన్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ శుక్రవారం రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. చెన్నై సెక్రటేరియట్లో జరిగిన ఈ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్, మంత్రి ఉదయ నిధి స్టాలిన్ సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఆయనతో పాటు ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్, ఎస్ఆర్ శివలింగం, రుక్కయ్య మాలిక్ అలియాస్ కవిగ్నార్ సల్మా సైతం డీఎంకే తరఫున నామినేషన్ దాఖలు చేశారు. మరో ఇద్దరు అన్నా డీఎంకే నేతలు రాజ్యసభకు నామినేషన్ వేశారు. ఇటీవల తన తాజా చిత్రం 'థగ్ లైఫ్' ఈవెంట్‌లో కన్నడ భాషపై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో బుధవారం వేయాల్సిన రాజ్యసభ నామినేషన్‌ను కమల్ హాసన్ వాయిదా వేసుకున్నారు. ఈ సినిమా వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. థగ్ లైఫ్ చిత్రం గురువారం విడుదలవడంతో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తమిళనాడులో త్వరలో ఖాళీ కానున్న ఆరు రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. ఆరుగురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం 2025 జూలై 25న ముగియనుండడంతో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే జూన్ 2న ప్రారంభమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 9న ముగియనుంది. ఆరు సీట్లకుగానూ 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే డీఎంకే వెల్లడించింది. అందులోనే ఒక స్థానానికి మిత్రపక్షమైన ఎంఎన్ఎంకు కేటాయించింది. 2018లో కమల్ హాసన్ స్థాపించిన ఎంఎన్ఎం పార్టీ విపక్ష ఇండియా కూటమిలో భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి ఇది మద్దతు ప్రకటించింది. ఇందుకుగాను జరిగిన ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. దీంతో 2025 ఎగువ సభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అప్పట్లో అంగీకరించింది

# ఉగ్రవాదానికి భారత్ తలవంచదు

తరువాయి భాగం

మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది. రూ.46వేల కోట్ల విలువ ప్రాజెక్ట్ ప్రధాని మోదీ శుక్రవారం జమ్మూకశ్మీర్లోని కత్రాలో రూ.46,000 కోట్ల విలువైన ప్రాజెక్టనకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత చినాబ్ రైల్వే వంతెన వద్దకు చేరుకున్న ప్రధాని వ్యూ పాయింట్ నుంచి వంతెనను పరిశీలించారు. తర్వాత ప్రాజెక్టుకు సంబంధించిన విశేషాలను అధికారులు ఫొటో ప్రజంటేషన్ ద్వారా మోదికి వివరించారు. ఐకానిక్ బ్రిడ్జ్ వద్ద ఏర్పాటు చేసిన రైల్వే మ్యూజియంను ప్రధాని సందర్శించారు. ఉధంపుర్‌శ్రీనగర్‌బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొన్న ఇంజినీర్లు, కార్మికులతో కూడా ప్రధాని ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర శాస్త్ర, సాంకేతికత శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పాల్గొన్నారు.తర్వాత చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. జాతీయ జెండాను చేతబూని వంతెనపై కాసేపు నడియాడారు. అలాగే దేశ తొలి రైలు తీగల వంతెన అయిన అంజీఖాడ్ బ్రిడ్జ్‌ను ప్రారంభించారు. అలాగే కత్రాశ్రీనగర్, కశ్మీర్‌కత్రా వందేభారత్ రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా ఊపారు.

**చినాబ్ వంతెన ప్రత్యేకతలు**

ఇది వరకు చైనాలోని బెయిపాన్ నదిపై ఉన్న షుబాయ్ రైల్వే వంతెన (275 మీటర్లు ఎత్తు) ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన బ్రిడ్జ్గా ఉంది. ఇప్పుడు ఆ రికార్డ్ను చినాబ్ వంతెన అధిగమించింది. భూకంపాలు, వరదలు, బాంబు పేలుళ్లను తట్టుకునే విధంగా దీనిని అత్యాధునిక సాంకేతికతతో నిర్మించారు. ఈ వంతెన జీవిత కాలం 120 ఏళ్లని ఇంజినీర్లు చెబుతున్నారు. దీనిపై గరిష్ఠంగా 100 కి.మీ వేగంతో రైళ్లు ప్రయాణించవచ్చు. 2002లో అటల్ బిహారీ వాజ్‌పేయీ హయాంలో ఈ చినాబ్ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. దాదాపు 23 ఏళ్ల తర్వాత మోదీ హయాంలో ఇది పూర్తయింది.కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని పాకిస్థాన్ కుట్ర పన్నుతోందని ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరుగు దేశం పర్యాటకానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్‌లోని పేదలపై పాక్ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. తద్వారా ఇక్కడి పేదల పొట్టగొట్టాలని పాక్ చూస్తోందని దుయ్యబట్టారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేదిలేదని ప్రధాని స్పష్టం చేశారు. పాక్ కుయుక్తులను ఎప్పటికప్పుడు భారత్ ఎండగడుతూనే ఉంటుందన్నారు. కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న కల నేటికి సాకారమైందని మోదీ అన్నారు.

# తుపాకీ ఎక్కుపెట్టినా నిజమే మాట్లాడతా

తరువాయి భాగం

దృష్టిలో ఉంచుకునే ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చాల్సి వచ్చిందని వెల్లడించారు. ఆనకట్టల నిర్మాణం సాంకేతిక నిపుణులకు సంబంధించిన అంశమని ఈటల వివరించారు. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టు మార్పుపై ప్రశ్నించగా కేబినెట్ నిర్ణయం మేరకే ఆనకట్టల నిర్మాణం జరిగిందన్నారు. సాంకేతిక కమిటీ, కేబినెట్ కమిటీ సిఫార్సు మేరకే మంత్రిమండలి నిర్ణయం తీసుకుందని తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు పైనా ప్రశ్నించగా నిధుల కొరత దృష్ట్యా కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పారిశ్రామిక, తాగునీటి వినియోగంపై డబ్బు వసూలు చేయాలని డీపీఆర్లో ఉందని, అయితే నగదు వసూలు చేయలేదని ఈటల రాజేందర్ కమిషన్‌కు వివరించారు. కాళేశ్వరం అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు, కాళేశ్వరం నష్టాలకు కారణమైన వారిపై చర్య తీసుకోవాలి, వారిని కఠినంగా శిక్షించాలి. కాళేశ్వరం నా మానస పుత్రిక అని కేసీఆర్ వందలసార్లు చెప్పారు, తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాలని కేసీఆరే నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రిపోర్టులు బయటపెట్టాలి, అప్పుడు తప్పు, ఒప్పులు ఎవరివో తెలంగాణ ప్రజలు తేలుస్తారని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో తన పాత్రేమీ లేదని ఈటల పేర్కొన్నారు. ప్రాజెక్టు రీ డిజైనింగ్ కోసం కేబినెట్ సబ్ కమిటీని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ కమిటీకి అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్రావు ఛైర్మన్ గా ఉన్నారని వివరించారు. నీటి లభ్యత అంశాన్ని దృష్టిలో పెట్టుకుని మేడిగడ్డ వద్ద ఆనకట్ట నిర్మాణం చేపట్టారన్న ఆయన, రూ.63 వేల కోట్లతో మొదట కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిపాదన చేశారని, తర్వాత దానిని రూ.82 వేల కోట్లకు పెంచారని చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా నైతిక విలువలు పాటించానన్న ఈటల రాజేందర్, తన కణతపై తుపాకీ పెట్టినా నిజమే మాట్లాడతానన్నారు. తప్పొప్పులు ఎవరివో తెలంగాణ ప్రజలు తేలుస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రిపోర్టులు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని సూచించారు. ఈ ప్రాజెక్టు తన మానస పుత్రిక అని కేసీఆర్ వందలసార్లు చెప్పారని, ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం ఆర్థికపరమైన అంశాలపై ప్రశ్నలు అడిగారు. కాళేశ్వరం



కార్పొరేషన్ రుణాలపై ఆర్థికశాఖ ప్రమేయం ఉందా అని అడిగారు. కాళేశ్వరం కార్పొరేషన్ పూర్తిగా ఇరిగేషన్ శాఖకు సంబంధించింది. ఆర్థిక శాఖకు ఏమాత్రం సంబంధం లేదు. నా కణతపై తుపాకీ పెట్టినా సరే నిజమే మాట్లాడతా. కాళేశ్వరం నా మానస పుత్రిక అని కేసీఆర్ వందలసార్లు చెప్పారు. కాళేశ్వరం నష్టాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి, కఠినంగా శిక్షించాలని ఈటల రాజేందర్ పేర్కొన్నారు

# బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

తరువాయి భాగం

స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు. ఈ నిర్మాణం గురించి ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని, వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ చెప్పినట్లు చెప్పారు. తాము చట్ట ప్రకారమే ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చినట్లు ఉత్తమ్ వివరించారు. తాము రాసిన లేఖలో ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా వివరించామన్నారు. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదని, తెలంగాణకు అన్యాయం జరిగితే ఎంత వరకైనా పోరాడుతామని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని, వెనక్కి తగ్గేదేలేదన్నారు.
బనకచర్లకు అనుమతులు ఇవ్వకుండా కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కృష్ణా బేసిన్ నుంచి తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే పదేళ్లు బీఆర్ఎస్ సహకరించిందని విమర్శించారు. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీఎంసీలు ఏపీకి వెళితే, బీఆర్ఎస్ హయాంలో 1,254 టీఎంసీలు తరలించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు నాటకాలు ఆడుతున్నారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# తొక్కిసలాటపై బెంగళూరు హైకోర్టు కీలక ఆదేశాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఆర్ బిసి విజయోత్సవ పరేడ్ వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం జరిగిన తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనకు సంబంధించి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (KSCA) కార్యవర్గ సభ్యులపై ఎలాంటి కఠిన చర్యలూ తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో తమపై దాఖలైన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘురామ్ భట్, పలువురు ఆఫీస్ బేరర్లకు భారీ ఊరట లభించింది. వీరితో పాటు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు అరెస్టు నుంచి రక్షణ లభించింది. ఈ పిటిషనర్లు అందరూ కోర్టు ప్రాదేశిక పరిధిని దాటి వెళ్లొద్దని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఆర్ కృష్ణ కుమార్ నిర్దేశించారు. ఒకవేళ దూర ప్రాంతాలకు వెళ్లాలని భావిస్తే తప్పకుండా కోర్టు అనుమతిని తీసుకోవాలన్నారు. కేసు విచారణకు సహకరించాలని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్సీఏ) అధికారులకు ఆయన సూచించారు. "తదుపరి విచారణ జూన్ 16 వరకు కేఎస్సీఏ మేనేజ్‌మెంట్‌పై ఎలాంటి చర్యలూ తీసుకోకూడదు. అయితే వారంతా విచారణకు సహకరించాల్సి ఉంటుంది" అని న్యాయమూర్తి స్పష్టం చేశారు.
కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ శశికిరణ్ వాదనలు వినిపించారు. 'ఈ కేసుపై దర్యాప్తు ప్రక్రియ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, ఇప్పటికిప్పుడు పోలీసులు ఎవరినీ అరెస్టు చేయబోరని హైకోర్టుకు తెలిపారు. దీనికి పిటిషనర్ల తరఫు న్యాయవాది స్పందిస్తూ ఇప్పటికే ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్‌ను అరెస్టు చేశారని న్యాయస్థానానికి తెలియజేశారు. ఈ వాదనను అడ్వకేట్ జనరల్ శశికిరణ్ కౌంటర్ చేస్తూ ఒక నిందితుడిని ఎయిర్‌పోర్టులో అరెస్టు చేశారని, అతడు దుబాయ్‌కు పారిపోయేందుకు యత్నిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు వివరణ ఇచ్చారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించి ఆర్సీబీ, డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, కేఎస్సీఏ నిర్వాహకులు, ప్రతినిధులను అరెస్టు చేస్తామని స్వయంగా సీఎం సిద్ధరామయ్య గురువారం ప్రకటించారని పిటిషనర్ న్యాయవాది గుర్తుచేశారు. ఈ వాదనలన్నీ విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఆర్ కృష్ణ కుమార్ పిటిషనర్లకు అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసుపై తదుపరి విచారణను జూన్ 16కు వాయిదా వేశారు.జూన్ 4న చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ విజయోత్సవానికి ముందు సంభవించిన తొక్కిసలాటలో 11 మంది చనిపోగా, 56 మంది గాయాలపాలయ్యారు.

# ఈటెల కేసీఆర్‌తో కుమ్మక్కైనారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి విచారణ అనంతరం ఈటెల వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లుగా, అంతా కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని బుకాయిస్తున్నారని మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రాజెక్టు నిధులతో తనకు సంబంధమే లేదని అనడం హాస్యాస్పదమని వ్యాఖ్యలు చేశారు. దేశమంతా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కోడై కూసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని... వేల కోట్ల అవినీతి జరిగిందంటూ గతంలో అనేక సార్లు ప్రధాని సహా పలువురు ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. కానీ ఈటెల అందుకు భిన్నంగా శుక్రవారం కమిషన్ ఎదుట ఇచ్చిన వివరణను చూస్తే కేసీఆర్‌తో కుమ్మక్కైనట్లు స్పష్టమైందన్నారు. కాళేశ్వరంలో ఈటెలకు కూడా వాటాలు ముట్టినందునే కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీతిపై పల్లెత్తు మాట కూడా విచారణ కమిషన్ ఎదుట ఎందుకు చెప్పలేదని ఈటెలను ప్రశ్నించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచినట్లు ఈటెల చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఈటెల ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లుందని అన్నారు. కేసీఆర్‌ను కాపాడేందుకు పూర్తిగా వకాల్తా పుచ్చుకుని వివరణ ఇచ్చినట్లు ఎంపీ మాటల ద్వారా కన్పిస్తోందన్నారు.
పక్కా ప్రీ ప్లాన్ ప్రకారం కేసీఆర్, హరీష్‌రావు, ఈటెల కూడబలుక్కుని ఒక్కటే సమాధానాలు చెప్పాలని, అవినీతి జరగలేదని బుకాయించేందుకు సిద్ధమై వచ్చి పచ్చి అబద్ధాలు వల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈటెల వ్యాఖ్యలు చూస్తుంటే హరీష్‌రావుతో ఆయన రహస్యంగా భేటీ అయ్యారని తాను చెప్పిన మాటలు నిజమని తేలిందన్నారు. టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే ప్రాజెక్టు కట్టారని చెబుతున్నారన్నారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని మొత్తుకున్న బీజేపీ నాయకులు ఇప్పుడ ఏ ముఖం పెట్టుకుని మాట్లాడతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో బీజేపీకి ఉన్న లోపాయికారి ఒప్పందం మేరకే కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటెలతో వివరణ ఇప్పించారా అని నిలదీశారు. దీనిపై బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. లేదంటే ప్రధాని సహా బీజేపీ పెద్దలకు కూడా వాటాలు ముట్టినట్లే అని.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలంతా భావించాల్సి వస్తుందన్నారు.
'కాళేశ్వరం విషయంలో బీజేపీ తన పంథా మార్చుకుందా? ఈటెల ఇచ్చిన వివరణ ఆయన సొంతమా? లేక బీజేపీ విధానమా? కాళేశ్వరంలో అవినీతి జరిగిందని బీజేపీ చెబుతుంటే... అసలు అవినీతే జరగలేదని మాట్లాడుతున్న ఈటెలపై చర్యలు తీసుకునే దమ్ముందా? కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించేందుకు సిద్ధమా?' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

# దేశంలో ఐదువేల కొవిడ్ కేసులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దేశంలో కరోనా మహమ్మారి కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రోజురోజుకు కేసులు భారీగా నమోదు అవుతున్నాయి. ఇప్పుడు యాక్టివ్ కేసుల సంఖ్య 5,000 మార్కును దాటింది. కేరళలోనే అత్యధిక కేసులు ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్, బంగాల్, దిల్లీలో విపరీతంగా నమోదు అవుతున్నాయి. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజా వివరాలను శుక్రవారం వెల్లడించింది. తాజా లెక్కల ప్రకారం, కొవిడ్ కేసుల సంఖ్య 3,364కు చేరింది. దేశంలో 5,364 యాక్టివ్ కేసులు ఉన్నాయి. గత 24 గంటల్లో నాలుగు మరణాలు నమోదయ్యాయి. 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు 55 మంది చనిపోయారు. మే 22 నాటికి దేశంలో మొత్తం 257 మంది యాక్టివ్ కేసులు ఉన్నాయి. అయితే క్రమంగా కొవిడ్ పెరుగుతున్న కొవిడ్ కేసులను దృష్టిలో పెట్టుకుని ఆక్సిజన్, ఐసోలేషన్ వార్డులు, వెంటిలేటర్లు, అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకను సూచించింది. కొవిడ్ 19 కేసులు విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తనిఖీలతో పాటుగా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తుంది. డాక్టర్ సునీత శర్మ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జూన్ 2,3 తేదీల్లో విపత్తు నిర్వహణ సెల్, అత్యవసర నిర్వహణ ప్రతిస్పందన సెల్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ సమీక్ష సమావేశం జరిగింది.ఆ సమయంలో పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చర్యలను తీసుకుంటున్నమని వారు తెలిపారు. IDSP కింద రాష్ట్ర, జిల్లా నిఘా విభాగాలు ఇన్ఫ్లుఎంజా లైక్ ఇల్నెస్ తీవ్రమైన అక్యూట్ రెస్పిరేటరీ ఇల్నెస్ లను నిశితంగా పరిశీలిస్తున్నాయని అధికారిక వర్గాలు తెలిపాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
07.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# శివాలయ నిర్మాణానికి భూమి పూజ

- పాల్గొన్న ఎమ్ఎల్ఏ యశస్విని రెడ్డి

**దేవరుప్పల, విశాలభారతి:**

మండలం, సింగరాజుపల్లి గ్రామంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు శివాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్ఏ యశస్విని రెడ్డి మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో దేవాలయ నిర్మాణం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారని, గ్రామంలో శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం దేవాలయాలు కేంద్రబిందువులుగా నిలుస్తాయని, గ్రామస్తుల ఆహ్వానానికి నేను ఎంతగానో కృతజ్ఞురాలినని, భవిష్యత్తులో ఈ గుడి గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రమవుతుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.

## బడిబాట కార్యక్రమం

**వాజేడు, విశాలభారతి:**



ములుగు జిల్లా వాజేడు మండలం కేంద్ర పరిధి లో బడిబాట కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి తల్లిదండ్రులు ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల్ని బడికి పంపించి పాఠశాల యందు పేర్లు నమోదు చేసుకొని చదివించాలంటూ గ్రామాలలో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు , పేరూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, భద్రాచలం, సంధ్యారాణి వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీస్వయం సమృద్ధి భారత్ కోసం కృషి చేస్తున్నారు

**తొర్రూరు, విశాలభారతి:**



బీజేపీ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలో స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ లో "11ఏళ్ళ మోడీ పాలన సంకల్పంతో సాకారం ' మండల కార్యశాల ఏర్పాటు చేయడం జరిగింది. బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్ మాట్లాడుతూ గత దశాబ్దం కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాలను మార్చివేసింది అని,25కోట్ల మందిని పేదరికం నుంచి బయట పడేసింది అని,వారు స్వయం సమృద్ధి సాధించేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని,ప్రతీ ఒక్క భారతీయుడు గౌరవంగా జీవించడానికి వీలుగా సమ్మిళిత, స్వయం సమృద్ధి భారత్ కోసం మోడీ గారు అనునిత్యం క్రృషి చేస్తున్నారు అని తెలిపారు. ప్రధాని ఆవాస్ యోజన పథకం కింద 4కోట్ల మందికి పక్కా ఇళ్లు, ఉజ్వల యోజన పథకం కింద 10కోట్ల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు,స్వచ్ఛ భారత్ కోసం 12కోట్ల మందికి మరుగుదొడ్ల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా అందరికీ ఉచిత వైద్యం,జన్ ధన్ అకౌంట్ ద్వారా అందరికీ బ్యాంకు ఖాతాలు, ఏడాదికి లక్ష కోట్లు ఖర్చు పెట్టి ధేశం మొత్తం జాతీయ రహదారుల నిర్మాణం,ధేశ వ్యాప్తంగా 81కోట్ల మందికి ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ఉచిత రేషన్ బియ్యం మరియు గోధుమల పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు గ్రామాల్లో, పట్టణాల్లో వసతుల కల్పన తో 25కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని, 11ఏళ్ళ మోడీ గారి పాలన అమృత పాలన అని,మరోవైపు ధేశ సరిహద్దు భద్రత వంటి అంశాల్లో మోదీ.తీసుకున్న సంచలన నిర్ణయాలు, సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్ విజయం ప్రపంచ వ్యాప్తంగా భారత్ సత్తా చాటిన పలు అంశాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ప్రజల్లో బీజేపీ పార్టీ పట్ల ఉన్న సానుకూల స్పందనను బీజేపీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేందుకు క్రృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల, వివిధ మోర్చాల బాధ్యులు,మండల ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మండల పదాధికారులు మంగళపల్లి యాకయ్య,ఆర్ .రాజ కుమార్ తదితరులు పాల్గొన్నార



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి

**దేవరుప్పల, విశాలభారతి:**

భారతీయ జనతా పార్టీ దేవరుప్పుల మండల సమావేశం మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ అధ్యక్షతన ఓ వేడుకల మందిరంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకుడు కమ్మగాని శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేస్తున్నారని, ఆ సంక్షేమ పతకాలతో దేశంలోని నిరుపేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే కాకుండా దేశం కూడా ఆర్థికంగా ప్రపంచంలో నాలుగో స్థానానికి చేరుకుందని,ఇటు దేశంలోని ప్రజల సంక్షేమం చూడటమే కాకుండా అటు దేశ భద్రతకు సంబంధించిన అంశాలలో, ఆపరేషన్ సిందుర్ విషయంలో కూడా ధైర్యంగా, ముందుచూపుతో దాయాది దేశం పాకిస్థాన్ యొక్క ఉగ్రవాద స్థవరలతో పాటు, ఎయిర్ బేసిన్లు, అణు ఇంధన స్థావరాలపై దాడులు జరిపి చుక్కలు చూపిస్తూ ప్రపంచ దేశాలతో శభాష్ మోడీ అనిపిస్తుంటే దేశంలో ఉండే కాంగ్రెస్ నేతలు మాత్రం పాకిస్థాన్ కి మద్దతుగా సొంత దేశం, మోది పై తప్పుడు ప్రచారం చేయడం సరైనది కాదని,పదకొండు సంవత్సరాల మోడీ పాలనలో దేశంలో జరిగే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నరసింహ చారి సీనియర్ నాయకులు సతిరెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి రాజు , బిజెవైఎం మండల అధ్యక్షుడు అన్వేష్ నాయక్ ,నాయకులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రెడ్డి రాజుల రమేశ్ జన్మదిన వేడుకలు

**దేవరుప్పల, విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల నాయకుడు రెడ్డిరాజుల రమేశ్ జన్మదిన వేడుకలను దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆద్వర్యంలో సింగరాజు పల్లి గ్రామ సమీపంలో ఉన్న వివేరా దాబాలో నిర్వహించగా ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని కేకును కోయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్, మండల నాయకులు తోటకూరి పాండు కృష్ణ, ఒడపల్లి రవి,దావేర అనిల్ కుమార్,దొపాటి రవి,జక్కుల గంగరాజు, నర్సయ్య, యాదగిరి, రాజేందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

నేటి యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపల్ లోని కోకాపేట గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ పోరాటయోధుడని కొనియాడారు.హిందూ ధర్మస్థాపన కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమని తెలిపారు.నేటి యువత శివాజీని అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, స్థానిక నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# బడిబాట ర్యాలీని ప్రారంభించిన మామిడాల యశస్విని రెడ్డి

**దేవరుప్పల, విశాలభారతి:**

పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశశ్వినీ రెడ్డి సింగరాజుపల్లిలో నిర్వహించిన బడిబాట ర్యాలీని ప్రారంభించి, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏంఎల్ఏ యశస్విని రెడ్డి మాట్లాడుతూ బాలల చదువు కాంతి యమే భవిష్యత్తు కు పాట అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో విద్యకు ఎంత ప్రాధాన్యత ఉందని అందుకే బడి బాటలాంటి కార్యక్రమాలు ద్వారా విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తుందని తెలియజేశారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి, ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల నమోదును పెంచాలని, అందుకు గ్రామస్తులు సహకరించాలని, ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాముఖ్యత నిస్తుందని, అధిక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎంఈఓ కళావతి, సింగరాజు పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూచిత్రానంద్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంబటి ఆంజయ్య, బాస్కుల ఆంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్,గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఏఏపిసి చైర్మన్లు నోముల పద్మ , జోగు అనిత,టీచర్లు చైతన్య, మాధవి,ప్రావీన, శ్రీదేవి,శారద, ఎల్లయ్య, సునీత,అంగన్వాడీ, టీచర్లు,మంగ,రేణుక,శ్రీలత, సిఏ లు మహేశ్వరి, స్వామి, గ్రామస్థులు, మహిళా సంఘాలు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**వాజేడు, విశాలభారతి:**

మండల పరిధి కృష్ణాపురం గ్రామంలో పైపూరు భీమేశ్వరరావు కుటుంబం దయానయ పరిస్థితిలో ఉండటంతో స్పందించి. వాజేడు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూగురుమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, బీర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమాల్లు రామకృష్ణ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందించినారు. వారి కుటుంబానికి ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఉండాలని పార్టీ మీ కుటుంబానికి ఏళ్ల వేళల అండగా వుంటుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొత్తగట్టు సాంబమూర్తి,పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ముడిగ తిరుపతి, కృష్ణాపురం మాజీ సర్పంచ్ పునెం నాగాచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు కట్టేటప్పుడు టెక్నాలజీ అనివార్యమైంది

- ఆధునిక డిజైన్‌లు ఇప్పుడు సూర్యాపేటలోనే..
- సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్
- కొప్పుల వేణారెడ్డి.

**సూర్యాపేట,విశాలభారతి:**

ఇల్లు నిర్మించేటప్పుడు నూతన టెక్నాలజీ, ఆధునిక డిజైన్‌లు తప్పనిసరి అవుతున్నాయని, ప్రజలు ఇప్పుడు హైదరాబాదుకు వెళ్లకుండానే సూర్యాపేటలోనే నాణ్యమైన ఆర్కిటెక్చర్ సేవలు పొందగలరని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన మాజీ కౌన్సిలర్ గుణగంటి వంశీ స్థాపించిన వంశీ బిల్డింగ్ డిజైనర్స్ అండ్ ప్లానర్స్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఇళ్ల నిర్మాణాల్లో నూతన ఆవిష్కరణలు మొదలైన తరుణంలో... సౌందర్యంతో పాటు టెక్నాలజీ సమ్మేళనంతో కూడిన డిజైన్‌లు ఇప్పుడు జిల్లా కేంద్రంలో అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇల్లు నిర్మించాలంటే అందులో సాంకేతికత, ఆధునికత, ఆకర్షణ కలగాలంటే ఆర్కిటెక్ డిజైన్స్ తప్పనిసరిగా హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే స్థానికంగానే నాణ్యమైన డిజైన్లు, ప్లాన్లు లభించనున్నాయని, ఇది పట్టణ అభివృద్ధిలో ఒక భాగంగా కొనసాగుతుందని వివరించారు. పట్టణ వాసులు నూతన ఆర్కిటెక్ డిజైన్లు, ప్లాన్లు పొందే వీలుగా పట్టణంలో షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఇంటి నిర్మాణాల్లో నూతన ఆవిష్కరణలు అవసరమని, ఈ దిశగా ఆర్కిటెక్చర్ డిజైన్స్ కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు. పట్టణ అభివృద్ధికి గుణగంటి వంశీ గతంలో కౌన్సిలర్‌గా సేవలు అందించారని కొనియాడారు. ఇప్పుడు నిర్మాణ రంగంలో అడుగుపెట్టి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. పట్టణ వాస్తవిక అవసరాలను తెలుసుకొని నాణ్యతతో కూడిన నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, మాజీ కౌన్సిలర్లు గుణగంటి రాములు, యం.డి. షఫీ ఉల్లా, గండూరి రమేష్, కట్కూరి కార్తీక్, ఆరె సురేష్ రెడ్డి, గుణగంటి సతీష్, తదితరులు పాల్గొన్నారు

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

- ఈ విద్యా సంవత్సరమే నవోదయ విద్యాలయం ప్రారంభం
- జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్

**మణుగూరు, విశాలభారతి:**

గ్రామంలోని పిల్లలు అందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తామని, డబ్బు ఖర్చు చేసి విద్యను కొనుక్కోవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరకగూడెంలో జరిగిన బడిబాట కార్యక్రమానికి సంబంధించిన గ్రామ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వ పాఠశాలలను సౌకర్యవంతంగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వాటిని బలోపేతం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ.నాగ రాజు శేఖర్, కరకగూడెం మండల విద్యాధికారి జి.మంజుల, విద్యాశాఖ ఇంజనీరింగ్ డీఈ, ఏఈ, తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, మండల సమాఖ్య సభ్యులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం, 07.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# సంస్థగత ఎన్నికలకు సన్నాక సమావేశాలు

**విశాలభారతి,వేలేరు:**

వేలేరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్ అధ్యక్షతన సంస్థగత ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలోముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సమన్వయకర్తగా వినయ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గ్రామ గ్రామాన గ్రామ శాఖ అధ్యక్షులను ఎన్నుకోవాల్సిందిగా మరియు మండలాధ్యక్షులను ఎన్నుకోవాల్సిందిగా కోరారు అదే కాకుండా ఈ ఎన్నుకునే క్రమంలో అంతర్గత కలహాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా ఎన్నుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మండల శాఖ అధ్యక్షులు అర్జీలు పెట్టుకోవాల్సిందిగా కోరారు.



# శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఉప్పల

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**

కొత్త పేటలో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ ఆలయ కమిటీ తోట నర్సింహా యాదవ్, వైస్ ప్రెసిడెంట్ తోట కొమురయ్య యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తోట మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత యోగ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

- **సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి**



**సూర్యాపేట,విశాలభారతి:**

ఈ నెల 9 నుండి ఈనెల 21 శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు ఉదయము ,సాయంత్రం రెండు బ్యాచ్ లుగా ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి తెలిపారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 6:45 వరకు నిర్మల హాస్పిటల్ రోడ్డు కవి సాగర్ హాస్పిటల్ ప్రక్క బజారులో, సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల 15 నిమిషాల వరకు బ్రాహ్మణ కళ్యాణ మండపం నందు ఈ యోగా శిక్షణ క్లాసులు నిర్వహిస్తున్నందున సూర్యాపేట పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యోగా శిక్షణ ద్వారా బిపి ,డయాబెటిస్ నడుమునొప్పి, వెన్నునొప్పి, సయాటికా, మోకాళ్ళ నొప్పులు, మెడ నొప్పి, తలనొప్పి మైగ్రేన్, థైరాయిడ్, ఓ బి సి టి మొదలగు వ్యాధులు, మానసిక సంబంధమైన వ్యాధులు, మహిళలకు రుతు సంబంధిత వ్యాధులు యోగ వల్ల నివారణ అగును అని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరములకు చాడపాపిరెడ్డి 9849804626 సంప్రదించాలన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

- **మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టొద్దు**
- **సోషల్ మీడియాపై పోలీసు నిఘా ఉంటుంది**
- **జిల్లా ఎస్పీ నరసింహా**



**సూర్యాపేట,విశాలభారతి:**

బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ జిల్లాలోని ముస్లిం సోదరి, సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిధిలోని ఈద్గాలు, మసీద్ ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్త కుండా తీసుకోవడం జరిగినదన్నారు. నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన చౌరస్తాలో పోలీసు పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరు సోదరభావంతో తమ పండగలు సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. సామాజిక మధ్యమాలు ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలగు వాటిలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టరాదని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా పై పోలీసు వారి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## దహన సంస్కరణలకు ఆర్థిక సాయం



**వాజేడు, విశాలభారతి:**

మండల పరిధి పేరూరు గ్రామపంచాయతీ లో రాంపురం గ్రామానికి చెందిన టేకుల శ్రీరాములు (60) అనే వ్యక్తి గురువారం రాత్రి 9 గంటల సమయంలో హఠాత్తుగా మృతి చెందాడు. అతడికి భార్య పిల్లలు లేకపోవడంతో ఆయన సమీప బంధువులు దహన కార్యక్రమాన్ని చేస్తున్న విషయం తెలుసుకొని ఆయా గ్రామాల కాపేడ్ యానిమేటర్ కె ప్రసాదు కాపెడ్ స్వచ్ఛంద సంస్థ తరపున దహన ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేశారు.

# నకిలీ విత్తనాలు ఎరువులను అరికట్టడంలో అధికారులు వైఫల్యం

- **ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు**



**సూర్యాపేట,విశాలభారతి:**

ఖరీఫ్ సీజన్ లో రైతాంగం అవసరాలను ఆసరాగా చేసుకొని కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలు విత్తనాలపై గుత్తాధిపత్యాన్ని కొనసాగిస్తూ నకిలీ విత్తనాలను, కల్తీ ఎరువులు పురుగు మందులను మార్కెట్ లో వెదజల్లి రైతాంగానికి అంటగడుతూ మోసం చేస్తున్నాయని అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) సమావేశాన్ని స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వి.కోటేశ్వరరావు ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం 125 లక్షల ఎకరాలలో పంట భూములు సేద్యం చేస్తున్నారని, దీనిలో వరి, పత్తి కి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని, ఇతర పప్పు దినుసులు, కూరగాయలకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ఇతర రాష్ట్ర, దేశాల నుండి దిగుమతి చేసుకుంటూ వినియోగదారులు, రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ పంట ప్రణాళికను రూపొందించి, దిగుమతి చేసుకొని పంటలను తెలంగాణలో ఉత్పత్తి పెరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో 20 లక్షల క్వింటాల విత్తనాల అవసరం ఉండగా...ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 20 శాతం మాత్రమే రైతంగానికి అందుబాటులో ఉంచిందని మిగతా విత్తనాల కోసం ప్రైవేట్ కంపెనీలపై రైతులు ఆధారపడివాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ లో రైతాంగానికి బ్యాంకు రుణాలు ఇవ్వాలని, వ్యవసాయ పరికరాలు సబ్సిడీలు అందించాలని, ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా ఇవ్వాలని పోరాటాలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. సూర్యాపేట జిల్లాలో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా దొరుకుతున్న వ్యవసాయశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని,వాళ్ళ తీరును మార్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్, ఏఐకేఎంఎస్ పి. లక్ష్మయ్య ,బొడ్డు శంకర్, జిల్లా కమిటీ సభ్యులు కోట మధుసూదన్ రెడ్డి, వీర్య నాయక్, వి. నరసింహారావు, కునుకుంట్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- **ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలి.**
- **పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి.**

**సూర్యాపేట,విశాలభారతి:**

విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రంను పి.డి.ఎస్.యు జిల్లా ప్రతినిధి బృందం ఇవ్వడం జరిగింది. అనంతరం పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ఉన్నదని, బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగించడం సరికాదని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. విద్యార్థులు లేరనే సాకుతో మూసివేత కు గురవుతున్న పాఠశాలలకు లోతైన పరిశీలన చేసి మూసివేత గురికాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోపక్క ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలిశాయనీ, తమ ఇష్టానుసారంగా ఫీజులు దండుకుంటూ హంగు ఆర్భాటాలు చూపించే విధంగా పాంప్లెట్లు పట్టుకొని గ్రామాలపై దండయాత్ర వలె అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నారనీ అయినప్పటికి ఉన్నత అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఉన్నత అధికారులు ఫీజుల దోపిడిని నియంత్రించి కార్పొరేటు, ప్రైవేటు అనుమతులేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ రకాలుగా టై, బెల్టు, బుక్స్ పేరుతో వసూలు చేస్తున్న జీరో దందాను నిలవరించాలని, పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లల తల్లిదండ్రులను ఆర్థిక భారం నుండి బయటపడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు మందడి శ్రీధర్, దూదిపాల ప్రవీణ్, ఎం.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

- **ఎక్లాస్ పూర్ బడిబాట గ్రామసభలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి.**

**సైదాపూర్ విశాలభారతి:**

పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఎక్లాస్ పూర్ గ్రామంలో నిర్వహించిన బడిబాట గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన ఉందని, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని పిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండేలా ప్రోత్సాహం అందుతుందని, ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహకారం లభిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు అన్నారు. సమాజంలోని ఒత్తిడిలను ఎదుర్కోవడానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సమర్థతను కలిగి ఉంటారని సమాజంలో అన్ని రంగాల్లో వారు రాణిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎక్లాస్ పూర్ గ్రామంలోని అన్ని పాఠశాలలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని మంచి ఉత్తీర్ణత శాతంతో ముందు ఉన్నాయని గ్రామస్తులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు పేర్కొన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టా రవీంద్ర చారి మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి పై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోబడుతుందని వారి అభిరుచిలకు అనుగుణంగా ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, గుండా రాము, గ్రామ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు శారద, కారోబార్ శ్రీనివాస్, ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది, అంగన్వాడి టీచర్, మహిళా సంఘాల బాధ్యులు, పాఠశాలల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ నాతి వీరభద్రం జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం

- **31 వర్ధంతి సందర్భంగా జనరల్ హాస్పిటల్ లో అల్పాహారం వితరణ.**



**సూర్యాపేట, విశాలభారతి:**

పీడిత ప్రజల పక్షపాతి మానవ హక్కుల పరిరక్షణ నాయకుడు డాక్టర్ నాతి వీరభద్రం జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని గోపా జిల్లా అధ్యక్షులు బూర రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట జనరల్ హాస్పిటల్ నందు ఆయన 31 వ వర్ధంతి సందర్భంగా ఉదయం అల్పాహార వితరణ కార్యక్రమం కుటుంబ సభ్యుల సహకారంతో లయన్స్ క్లబ్ స్పందన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ డాక్టర్ నాతి వీరభద్రం పేద ప్రజల సేవ చేస్తూ పేద ప్రజల డాక్టర్ గా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తాడిత, పీడిత ప్రజల కోసం నిరంతరం పాటు పడేవారు అని అన్నారు. పేద ప్రజలకు చేసిన వైద్యం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలబడ్డాయని వారన్నారు. అతని కుమారుడు నాతి సవీందర్ కుమార్ సూర్యాపేట జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సూర్యాపేట జిల్లాలో ప్రముఖులలో ఒకరుగా తన తండ్రి 31 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఇలాంటి వర్ధంతి, జయంతి లను ప్రతి సంవత్సరం పేద ప్రజల పక్షాన చేసుకోవాలని ఆయనను అభినందించారు. అలాసపురి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాతి సవీందర్ కుమార్, నాతి సంపత్ కుమార్, సముద్రాల మనోహర్ బాబు, తంగెల లక్ష్మీకాంతరెడ్డి, లింగమంతుల గుట్ట మాజీ చైర్మన్ కోడి సైదులు, రాచకొండ శ్రీనివాస్, ఉన్నాం సత్యనారాయణ రావు, సింగరికొండ సుకుమార్, గవ్వ కేశవరెడ్డి, చేరాల వేణు, రేషం రాజు, బొడ్డు కాటమయ్య రాజు, కప్పల వెంకన్న, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
07.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## జర్నలిస్టుల పిల్లలకి ఫీజు మినహాయించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్య కు వినతి

**కరీంనగర్,విశాలభారతి:**

కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ....జర్నలిస్టులు సరైన వేతనాలు లేక కనీస ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది జర్నలిస్టులు విద్యార్థుల ఫీజులు చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. జిల్లాలో అనేకమంది విలేకరులు జర్నలిజంలో నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజు మినహాయింపు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేసి జర్నలిస్టులకు అండగా నిలవాలని డిఈవో కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై డిఈవో సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్ కాపీలు అందించిన ఎమ్మెల్యే



**విశాలభారతి,వేలేరు:**

వేలేరు మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకుఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మండల తహసిల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న మరియు రెవెన్యూ అధికారులు అన్ని గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయల విరాళం అందించిన ఎమ్మెల్యే గూడెం

**పటాన్ చెరు,విశాలభారతి**





పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అనునిత్యం తన దైవభక్తిని చాటుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ నూతన దేవాలయం నిర్మాణం జరిగిన విరాళాలు అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. తాజాగా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో గల సీతారామ దాసంజేనేయ స్వామి దేవాలయంలో "శ్రీ భవానీ కోటి పార్థవ పంచ ముఖ లింగేశ్వర స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల విరాళం అందించారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన తొగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారిని కలిసి.. ఆశీర్వాచనాలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లోనూ ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, రాజు, రాజేష్, భక్తులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ

**కరీంనగర్,విశాలభారతి:**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాపురావుమాట్లాడుతూ....మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని,ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కరీంనగర్, హుజురాబాద్ లో ఇచ్చిన ఇళ్ళ స్థలాల సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

- పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్

**కె.యూ క్యాంపస్, విశాలభారతి:**




మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ బిల్డింగులో తలపెట్టిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని పోలీసులు అడ్డుకున్నారు.ఈ సమావేశానికి పర్మిషన్ లేదంటూ పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ తెలిపారు. దీంతో యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆఫీస్ నుండి ఫస్ట్ గేట్ వరకు నిరసన ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.... మధ్య భారతంలో శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు.ఒక విద్యార్థి సంఘం నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు.మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఎన్కౌంటర్ హత్యలను ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాణి, నాయకులు జయంత్, టీపీఎఫ్ రాష్ట్ర నాయకులు బి రమాదేవి, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగరాజు, న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బండి కోటేశ్వరరావు, భారత్ బచావో నాయకులు వెంగల్ రెడ్డి, ప్రవీణ్, పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అజయ్, డి ఎస్ ఏ నాయకులు శివ, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, ఉదయ్ సింగ్,చార్వాక బాసిరెడ్డి, జనగాం కుమార్,స్వామి,హరిబాబుతోపాటు ఇతర విద్యార్థి సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డ్రగ్స్ వల్ల ఒక తరాన్ని కోల్పోతున్నాం

- హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ కోఆర్డినేటర్ డ్యాగాల సారయ్య

**విశాలభారతి,ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండలంలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర శుక్రవారం రెండవ రోజు గోపాల పూర్,జిలుగుల, పెంచికలపేట, జగన్నాధపూర్ గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య మాట్లాడుతూ ఈ డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర హుస్నాబాద్ జేఏసీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని అదేవిధంగా గ్రామాలలోనున్న మహిళ తల్లులతో మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను వినియోగిస్తూ వాటికి బానిసవుతూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించ వలసిన పిల్లలు డ్రగ్స్ తీసుకోవడం వల్ల వారి మానసిక, శారీరక, సామాజిక బాధ్యతలు పూర్తిగా విస్మయించి తల్లిదండ్రుల ఆశలను నీరుగారిస్తున్నారు. అదేవిధంగా ఒక తరం కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సాతూరి చంద్రమౌళి ,సీసీ లు అంబాల శ్రీనివాస్, హైమావతి, పెట్టెం కుమార్ స్వామి, తాళ్ల పెల్లి జగన్ ,చుంచు ఐలయ్య, తాళ్లపేల్లి ప్రభాకర్, తాళ్లపేల్లి సాగర్ తాళ్ల పెల్లి కోటి, కర్రె సమ్మయ్య తెలంగాణ సాంస్కృతిక కళాకారుల సారథులు మహిళలు, ప్రజాప్రతినిధులు, సి ఎ లు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు నియోజకవర్గంలోని.. రైతులందరికీ భరోసా అందించండి

- గుమ్మడిదల మినహా..నాలుగు మండలాలకు రైతు భరోసా రాలేదు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను కోరిన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి
- త్వరలోనే నిధుల విడుదలకు హామీ ఇచ్చిన మంత్రి
- 22 వేల మంది అన్నదాతల ఖాతాల్లో జమ కానున్న రూ.15.11 కోట్లు

**రామచంద్రాపురం,విశాల భారతి:**



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండలంలోని గ్రామాలకు మినహా మిగిలిన పటాన్ చెరు, రామచంద్రాపురం, అమీన్ పూర్, జిన్నారం మండలాల్లోని 48 గ్రామాలకు 2024 2025 సంవత్సరానికి సంబంధించిన రైతు భరోసా విడుదల కాలేదు. గుమ్మడిదల మండలంలోని 6,432 మంది అన్నదాతలకు యాసంగి సీజన్‌కు సంబంధించి ఎకరానికి ఆరు వేల చొప్పున రూ.3.78 కోట్ల రైతు భరోసా మొత్తం వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. మిగిలిన నాలుగు మండలాల్లోని 22,103 మంది రైతులకు రూ.15.11 కోట్ల మేర రైతు భరోసా నిధులు రావాల్సి ఉంది. యాసంగి సీజన్ ముగిసి, వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నా ఆ రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదు. దాంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు. దాంతో మంత్రి తుమ్మల స్పందిస్తూ.. రైతులకు రావాల్సిన రైతు భరోసా మొత్తాన్ని త్వరలోనే విడుదల చేసి, సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఎమ్మెల్సీ అంజిరెడ్డికి హామీ ఇచ్చారు. నిధుల విడుదలకు హామీ ఇచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతుల తరపున ఎమ్మెల్సీ అంజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమం

- ప్రైవేట్ పాఠశాలలు వద్దు..ప్రభుత్వ పాఠశాలలే ముద్దు
- మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ

**విశాలభారతి, ఎల్కతుర్తి:**




ఎల్కతుర్తి మండలం దామెర గ్రామం బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జడ్పిహెచ్ఎస్ తిమ్మాపూర్ ఎంపీపీఎస్ దామెర ఎస్సీ కాలనీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభకు మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ హాజరయ్యి తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు ఎన్రోల్మెంట్ గురించి ప్రభుత్వ పాఠశాలలో లభిస్తున్న వసతులు సౌకర్యాలు గురించి మార్గదర్శనం చేశారు.పాఠశాలల్లో బడిబాట ప్రచారంలో భాగంగా కరపత్రాలు తల్లిదండ్రులకు గ్రామస్తులకు పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, తిమ్మాపూర్ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పుష్పలీల, దామెర పాఠశాల చైర్మన్ రాజేశ్వరి గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ ఆదాం మరియు మాజీ ఎస్ఎంసి చైర్మన్ కుమార్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు గ్రామ యువత మాజీ విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..
- పటేల్ గూడలో ఘనంగా వన మహోత్సవం

**పటాన్ చెరు,విశాలభారతి**



నూతన దేవాలయాల నిర్మాణాలకు, అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ గ్రామంలో మాజీ ఎంపీపీ దేవానంద్ సొంత నిధులతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత దేవాలయం స్వాగత తోరణాన్ని శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని చెప్పారు.

**మానవ మనుగడకు ప్రకృతే ఆధారం..**

ప్రకృతి, పర్యావరణం పైనే మానవ మనుగడ ఆధారపడి ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పటేల్ గూడ గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని.. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జీ 7 సమ్మిట్‌కు మోదీకి ఆహ్వానం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:కెనడాలో జరుగనున్న జీ 7 దేశాల శిఖరాగ్ర సమావేశం కోసం ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం అందింది.కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ ఈ మేరకు మోదీకి ఫోన్ చేసి ఆహ్వానం పలికారు. కెనడాలోని కననాస్కిస్‌లో జరిగే జీ 7 శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాలని కోరారు. ప్రధాని మోదీ ఈ విషయాన్ని ధృవీకరించారు. తాను పాల్గొంటానని ఆయన తెలిపారు. 'కెనడా ప్రధాన మంత్రి మార్క్ జె కార్నీ నుంచి ఫోల్ కాల్ రావడం ఆనందంగా ఉంది. ఇటీవలి ఎన్నికల విజయంపై ఆయనను అభినందించా. ఈ నెల చివర్లో కననాస్కిస్‌లో జరిగే జీ 7 శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపా. ప్రజల మధ్య బలమైన సంబంధాలతో ముడిపడి ఉన్న శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా భారత్, కెనడా పరస్పరం గౌరవం పొందాయి. నూతన శక్తితో కలిసి పనిచేస్తాం. శిఖరాగ్ర సమావేశంలో మన మీటింగ్ కోసం ఎదురు చూస్తున్నా' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, భారత్, కెనడా మధ్య ఉన్న నెలకొన్న విభేదాల కారణంగా జీ 7 సమ్మిట్‌కు ప్రధాని మోదీ దూరంగా ఉంటారన్న ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే కెనడా ఎన్నికల్లో నిర్ణయాత్మక విజయం సాధించిన తర్వాత కార్నీ ప్రధాని బాధ్యతలు చేపట్టారు.



## ఆలయాలతో ఆధ్యాత్మిక శోభ

- ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకోవాలి
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- హుస్నాబాద్ నియోజకవర్గంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవం

పటాన్ చెరు,విశాలభారతి

దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. ఆ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. దేవాలయాల నిర్మాణంతో భక్తిభావం అలవడడంతో పాటు మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి రాజయ్య, కుమార్, రవీందర్, రమేష్, సురేందర్, రాజయ్య, మల్లేష్, మహేష్, రంజిత్, మహేష్, శ్రీనివాస్, రవి, శేఖర్, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.







## భారతి నగర్ డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భరోసా
- కార్పొరేటర్ సింధుతో కలిసి కాలనీల పర్యటన
- అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకు హామీ

పటాన్ చెరు,విశాలభారతి

భారతి నగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేస్తానని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ చెప్పారు. డివిజన్ పరిధిలోని కాలనీల్లో శుక్రవారం జోనల్ కమిషనర్ హేమంత్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ ఎస్.ఈ శంకర్, పారిశుద్ధ్యం విభాగం అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఐజీ మెయిన్ రోడ్ నుండి మ్యాక్ సొసైటీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల కనెక్షన్ మరియు ఇతర పనుల వలన గుంతలు ఏర్పడ్డాయని, నూతన సిసి రోడ్ మంజూరు చేయాలని, మ్యాక్ సొసైటీ కాలనీ కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ సింధు జోనల్ కమిషనర్ ను కోరారు. మాక్స్ సోసైటీ కాలనీకి వెళ్లే దారిలో భేల్ స్థలంలో రోడ్డుకిరువైపులా చెత్తచెదారం పేరుకుపోయి దుర్గంధభరితమైన వాసన వస్తున్నదని, బెల్ యాజమాన్యంతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. చైన్ లింక్ మెష్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియా రోడ్డులో ఇళ్ల పైన వేలాడుతున్న విద్యుత్ వైర్లు ఉన్న స్తంభాలను తొలిగించి నూతన స్తంభాలను వేయాలని కార్పొరేటర్ కోరగా వీటన్నింటిని జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బిడిఎల్ మరియు ఎం.ఐ.జీ కాలనీలో ఓపెన్ జిమ్ పరికరాలు పలుమార్లు విజ్ఞప్తి చేసిన రిపేర్ చేయడం లేదని, పటాన్ చెరు సర్కిల్ కు బ్రాంచ్ ప్రూనింగ్ వెహికల్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను మంజూరు చేయడానికి కృషి చేస్తానని జోనల్ కమిషనర్ హేమంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఈ దేవేందర్, ఏఈ ఫైజల్, మెడికల్ ఆఫీసర్ విజయ రామరావు, కాలనీ అధ్యక్షులు, సర్కిల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్

- రాష్ట్ర ఉపాధ్యక్షునిగా షేక్ దస్తగిర్ (చోటు)

పటాన్ చెరువిశాలభారతి

తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణానికి చెందిన ఆటో యూనియన్ నాయకుడు షేక్ దస్తగిర్ (చోటు) నియమితులయ్యారు. ఈ మేరకు ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంద రవి కుమార్ ఉత్తర్వులను జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆటో జేఏసీ సమావేశంలో చోటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మంద రవి కుమార్ షేక్ దస్తగిర్(చోటు) కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చోటు మాట్లాడుతూ తనకు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు మంద రవి కుమార్, సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు భూగుడాల సాయిలు, బసవచారి, సముద్రాల తిరుమలరావు, బానోతు నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కామిశెట్టి సైదులు, బానోతు భాగ్యనాయక్, శివ, నాగేశ్వరరావు, పోతురాజు మురలీకృష్ణ, నరేష్, ఎస్.కే సలీం తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ బస్టాండ్ షాప్ యజమానుల గోడు

- నీరు, కరెంటు లేక బాధలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లే విజ్ఞప్తి

భీమదేవరపల్లి,విశాలభారతి:

హుజురాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలోని ముల్కనూర్ బస్టాండ్ ఆవరణలో టెండర్ల ద్వారా కేటాయించిన 18 షాపులకు సంబంధించి ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. 2024 నవంబర్‌లో జరిగిన ఓపెన్ టెండర్ల ద్వారా ఈ షాపులను పొందిన వ్యాపారులు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు రూ.60,000 చొప్పున అడ్వాన్సుగా చెల్లించారు. అప్పటి నుంచి నెలలుగా అద్దె కూడా చెల్లిస్తూ వస్తున్నారు. ఆర్టీసీ సివిల్ ఇంజినీర్లు సూచించిన స్థలాల్లో షాపుల నిర్మాణం జరిగింది. కానీ, ఇటీవల హుజురాబాద్ డిపో పరిధిలోని ముల్కనూర్ బస్టాండ్‌ను హనుమకొండ డిపో పరిధిలోకి మార్చడంతో అనర్థాలు మొదలయ్యాయి. తాజా పరిణామాలతో ముల్కనూర్ బస్టాండ్ పరిధిలో నీరు, కరెంటు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సదుపాయాలు అందకుండా పోయాయి. ఈ పరిస్థితుల్లో, తమ సమస్యను ఎవరికీ చెప్పాలో, ఎవరితో చర్చించాలో తెలియక టెండర్ షాప్ యజమానులు అయోమయంలో పడుతున్నారు. వారి ఆందోళనలను ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. "మేము డబ్బులు చెల్లించాం, నిర్మాణం పూర్తి చేసాం. కానీ ఇప్పుడు మాకు కనీస సదుపాయాలు లేవు. ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదు," అని ఒక షాపు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. ముల్కనూర్ బస్టాండ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో ఉన్నా, ఇప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదని, మంత్రి స్వయంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని టెండర్ ద్వారా షాపులు పొందిన వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## అంబులెన్స్ అందించిన హీరో మంచు విష్ణు

- క్రైస్తవ జన సమితి ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్

హైదరాబాద్,విశాలభారతి:

క్రైస్తవ జన సమితి అధ్యక్షులు మాసారం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలో పేద ప్రజల కోసం ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి అంబులెన్స్ దాత సినీ హీరో, మా అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు , మా అసోసియేషన్ సభ్యులు శివ బాలాజీ ముఖ్య అతిథులుగా వచ్చారు. మంచు విష్ణు జెండా ఊపి అంబులెన్స్ ను ప్రారంభించారు.అంబులెన్స్ ఉచిత ఫోన్ నెంబర్ 7780699070. దీనిని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తులో ఈ సంస్థకు అండగా ఉంటానని మాట్లాడాడు విష్ణు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సత్వర పరిష్కారమే లోక్ అదాలత్

హైదరాబాద్,విశాలభారతి:



చట్టంలో అందరికీ అవగాహన లేని విషయాలు చాలానే ఉంటాయి. అందులో ఒకటి లోక్ అదాలత్ (పీపుల్స్ కోర్ట్) ఒకటి. కేసుల సంఖ్య పెరిగిపోవడంతో వాటి సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్‌ను తీసుకొచ్చారు. దీని ద్వారా ఇరువర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చు. లోక్ అదాలత్ అనేది లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, 1987 ప్రకారం ఒక చట్టబద్ధమైన సంస్థ. దేశంలో ఉపయోగించే ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానంగా రూపొందించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు లేదా న్యాయస్థానంలో ప్రీలిటిగేషన్ దశలో ఉన్న కేసులను పరిష్కరించే వేదిక ఇది. ఈ చట్టం ప్రకారం లోక్ అదాలత్‌లు ఇచ్చే అవార్డు సివిల్ కోర్టు కేసుగా పరిగణించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను మాత్రమే లోక్ అదాలత్‌ల ద్వారా సత్వరంగా పరిష్కరించుకోవచ్చు. ఇక్కడ ఇచ్చే తీర్పు అంతిమం. లోక్ అదాలత్ కేసు పరిష్కారం అయినప్పుడు అవార్డుకు వ్యతిరేకంగా ఏ న్యాయస్థానం ముందు అప్పీల్ చేయడానికి కుదరదు. లోక్ అదాలత్ తీర్పుతో ఇరుపక్షాల మధ్య మంచి సంబంధాలు ఏర్పడుతాయి. ఇలా పరిష్కరించుకుని డబ్బును సమయాన్ని ఆదా చేసుకోవచ్చని అన్నారు.




## సంఘం అభివృద్ధి కొరకై కాపులు ముందుకు రావాలి

- కాపు ఆత్మీయ కలయికలో సంఘం అధ్యక్షుడు బుచ్చ రాజేశ్వరరావు పిలుపు

కూకట్ పల్లి విశాలభారతి:

కూకట్ పల్లి, కే పి హెచ్ బి కాలనీ 9 వ ఫేస్ లో గల ప్రెస్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు బచ్చు రాజేశ్వర్ రావు (రాజా) బచ్చు మల్లి ఆధ్వర్యంలో కాపు ఆత్మీయ కలయికను నిర్వహించారు. ఇందులో భాగంగా సంఘం అభివృద్ధి తీసుకోవలసిన చర్యలు పై చర్చించారు. పలువురు ఇచ్చిన సలహాలు సూచనలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 23న సమావేశానికి అందరం కలిసి సమావేశమై నిర్ణయం తీసుకుందాం అని పెద్దలు వివరించారు.ఈ కార్యక్రమంలో సమావేశంలో పెద్దలు భగవాన్, నారాయణ రావు, నరేన్, కొత్తపల్లి సుబ్బారావు, సత్య నారాయణ రావు, కొల్లా శంకర్, ప్రసాద్, యువ నాయకులు బచ్చు మల్లి, వలవల నాయుడు, సుభాష్, సుబ్బారావు, తుమ్మల మోహన్, బాలాజీ, పాపారావు, నాయుడు మురళి, లడ్డు సాయి, ఇస్సు, నారాయణ, సుబ్బు, సుబ్రమణ్యం, గిరి నాయుడు, నిమ్మకాయల నాయుడు మరియు మహిళామణులు గాలి అనిత, ఏళ్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఈ మిస్సు దురదృష్ట నాయిక

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన `ఆపరేషన్ వేలెంటైన్`లో నటించింది మానుషి చిల్లర్. తనదైన అందం, నటనతో ఆకట్టుకున్నా కానీ, ఆ తర్వాత తెలుగులో అవకాశాలు అందుకోలేదు. ఈ భామ బాలీవుడ్ లో పృథ్వీరాజ్ అనే హిస్టారికల్ మూవీలో ఖిలాడీ అక్షయ్ కుమార్ సరసన నటించింది. అక్కడ కూడా సరైన విజయాల్లేవ్. ప్రపంచ సుందరిగా కిరీటం గెలుచుకుని, సినీరంగంలో ప్రవేశించిన మానుషికి ఈ రంగంలో సరైన అవకాశాల్లేవ్. ఇప్పటివరకూ అందాల పోటీల నుంచి వచ్చిన చాలా మంది భామలతో పోలిస్తే, మానుషి దురదృష్ట నాయిక అనడంలో ఎలాంటి సందేహాల్లేవ్. మానుషి నటిగా ఎంట్రీ ఇచ్చాకే మూడేళ్ల పాటు కరోనా క్రైసిస్ తీవ్ర ఆటంకాల్ని కలిగించింది. ఆ రకంగా కూడా మానుషి ఎదుగుదలకు చెక్ పడింది. అయినా పట్టువదలని విక్రమార్కుని సోదరిలా మానుషి అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే ఉంది. అయితే మానుషి ఇటీవల స్త్రీ వాదాన్ని బయటపెట్టడం ఇండస్ట్రీలో చర్చగా మారింది. వినోద పరిశ్రమలో మహిళల పట్ల ఉన్న అవగాహన గురించి మానుషి చిల్లార్ మాట్లాడుతూ, స్త్రీలు నిరంతరం అగౌరవం, ధిక్కారం కారణంగా చర్చల్లోకొస్తారని వ్యాఖ్యానించింది. సినీ పరిశ్రమలో స్త్రీ ద్వేషపూరిత వైఖరిని మానుషి విమర్శించారు. స్త్రీ ద్వేషపూరిత మనస్తత్వం కారణంగా, స్త్రీ విజయాన్ని ఆమెకు ఆపాదించకుండా, పురుషుడి పోషణకు ఆపాదించడం సులభం. వాస్తవ ప్రపంచంలో ఎటువంటి ప్రభావం చూపని తెలివితక్కువ కామెంట్లను నేను ఎప్పుడూ విస్మరించాను.. కానీ నిరంతరం పని చేసే మహిళల విషయంలో, ముఖ్యంగా వినోద పరిశ్రమలో అలాంటి అగౌరవం, ధిక్కారాలను చూస్తున్నాను.. అని వ్యాఖ్యానించారు. నేను సాధికారత కలిగిన, విద్యావంతులైన వాతావరణంలో పెరిగాను, అక్కడ లింగభేధంతో సంబంధం లేదు. అందరికీ సమాన విలువ ఉంటుంది. కానీ నేను కూడా ఇండస్ట్రీలో అవమానాలకు గురయ్యాను.. అని తెలిపింది. మగవాళ్లు కష్టపడి పనిచేస్తారు..విజయం సాధిస్తే ప్రతిభావంతులు.. అయితే మహిళలు అవకాశవాదులు.. గోల్డ్ డిగ్గర్స్.. మానిప్యులేటర్లు! ఇలాంటి చెడు విన్నాను... అని తెలిపింది.మానుషి 2017లో ప్రపంచ సుందరి కిరీటం గెలుచుకుంది. ఇతర అందాల భామల్లానే వెండితెర కలలను నిజం చేసుకునేందుకు బాలీవుడ్ లో అడుగుపెట్టింద. స్టార్ హీరో అక్షయ్ కుమార్ సరసన చారిత్రాత్మక డ్రామా సామ్రాట్ పృథ్వీరాజ్ చిత్రంతో బాలీవుడ్‌లో రంగ ప్రవేశం చేసింది. విక్కీ కౌశల్ సరసన ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ, వరుణ్ తేజ్ సరసన ఆపరేషన్ వాలెంటైన్ వంటి ప్రాజెక్టులను చేసింది. అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్, అలయ ఎఫ్ నటించిన బడే మియాన్ చోటే మియాన్‌లోను మానుషి కనిపించింది. ఇవన్నీ ఫ్లాప్ సినిమాలు. తదుపరి జాన్ అబ్రహంతో కలిసి టెహ్రాన్ చిత్రంలో కనిపించనుంది.



## ప్రియమణికి ఐకాన్ స్టార్ ఛాన్స్ ఇచ్చాడా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ భారీ ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇద్దరు గ్లోబల్ మార్కెట్ నే టార్గెట్ చేసి బరిలోకి దిగుతున్నారు. ఇప్పటికే ఇరువురు 1000 కోట్ల క్లబ్ లో చేరిపోయారు. మార్కెట్ పరంగా బన్నీ మరింత ముందంజలో ఉన్నాడు. ఇప్పుడతడి టార్గెట్ ఏకంగా 2500 కోట్లపైనే గురి పెట్టాడు. అదీ అట్లీ సినిమాతోనే సాధ్యమయ్యేలా ఇరువురు ముదుకు కదులున్నారు.ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. సినిమా గ్రాండ్ గా లాంచ్ చేయాలని చూస్తున్నారు. ఇందులో బన్నీకి జోడీగా ముగ్గురు భామల్ని పరిశీలిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. గ్లోబల్ స్థాయిలో అప్పిరియన్స్ ఉండే నాయికల్నే పరిశీలిస్తున్నట్లు వినిపిస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ లో ప్రియమణి ఓ కీలక పాత్రకు ఎంపిక చేస్తున్నట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అదే జరిగితే బన్నీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. బన్నీ పాన్ ఇండియా స్టార్ కాక ముందు ఓ షోలో ప్రియమణి తనతో కలిసి నటించే ఛాన్స్ రాలేదని ఓపెన్ అయింది. ప్రతిగా బన్నీ తప్పకుండా కలిసి పనిచేద్దాం. ఇప్పటికీ హాట్ గానే ఉన్నారు. వయసేం అయిపోలేదు కదా? అన్నారు. అందుకు ప్రియమణి ఎంతో సంతోష పడింది. ఆ ఛాన్స్ ఎప్పుడొస్తుందా? అని ఎదురు చూస్తుంది.ఇప్పుడు ఏకంగా గ్లోబల్ మూవీలోనే ఆ ఛాన్స్ కు సమీపంలో ఉంది. సినిమాలో ఏదైనా కీలక పాత్రకు ఆమె ను ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. అట్లీ కూడా ప్రియమణికి మంచి స్నేహితుడు. జవాన్ లో కూడా ఆమెకు కీలక పాత్ర ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బన్నీ 22లో మరింత మంచి రోల్ వచ్చే అవకాశం ఉంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.